మహబూబ్‌నగర్ టౌన్ : బీకేరెడ్డి కాలనీలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

జడ్చర్ల : హోలీ ఆడుతున్న పట్టణవాసులు

రాజాపూర్ : తిర్మలాపూర్‌లో హోలీ వేడుకలు

జడ్చర్లటౌన్ : జడ్చర్లలో రంగులు చల్లుకుంటున్న ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్‌లో రంగులు చల్లుకుంటున్న పట్టణవాసులు

హోలీ సంబురాల్లో పాల్గొన్న భగీరథ కాలనీవాసులు

రంగుల.. సంబురం

- జిల్లాలో హోరెత్తిన హోలీ సంబురాలు
- ఉదయం నుంచే రంగులతో చిన్నారులు
- మార్మోగిన డీజే, బ్యాండ్‌మేళాల మోతలు
- పల్లె, పట్నంలో డ్యాన్స్‌లతో యువత కేరింత
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోని ప్రజలు సోమవారం హోలీ పండుగను సంబురంగా జరుపుకొన్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ సరదాగా గడిపారు. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం. హోలీకి ముందురోజు రాత్రి కామదహనం చేశారు. చిన్నారులు వాటర్‌గన్‌లతో రంగులు చల్లుకుంటూ సందడిగా గడిపారు. గ్రామాల్లో మహిళలు బొడ్డెమ్మ వేస్తూ, ఇంటింటికీ తిరిగి పాటలు పాడుతూ హోలీ ఆడగా.. పట్టణాల్లో రంగులు చల్లుకుంటూ డీజే పాటలకు యువత స్టెప్పులేస్తూ సందడిగా గడిపారు.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, మార్చి 25

హోలీ సంబురాల్లో చిన్నారులు

దేవరకద్రలో హోలీ సంబురాల్లో పాల్గొన్న చిన్నారులు

సంబురాల్లో నారాయణపేటవాసులు

మూసాపేట : అడ్డాకులలో హోలీ వేడుకలో పాల్గొన్న మహిళలు

నవాబ్‌పేట: పల్లెగడ్డలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు, చిన్నారులు

పాలమూరు : జైనల్లీపూర్‌లో హోలీ ఆడుతున్న బాలికలు

రంగులు చల్లుకుంటున్న మహబూబ్‌నగర్ పట్టణవాసులు

భూత్పూర్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు

నారాయణపేట టౌన్ : పేటలో హోలీ సంబురాల్లో మహిళలు

దేవరకద్ర రూరల్ : కౌకుంట్లలో హోలీ ఆడుతున్న యువకులు

ఊట్కూర్ : మల్లేపల్లిలో బొడ్డెమ్మ వేస్తున్న మహిళలు

హన్వాడ : రంగులు వేసుకున్న యువకులు

నారాయణపేట రూరల్ : ఉట్టిని పగులగొడుతున్న విద్యార్థులు

నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), మార్చి 25 : మండలంలోని సుంకరామయ్య పల్లికి చెందిన న్యాయవాది వెంకట్రామిరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్రామిరెడ్డితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Thirupathi Mallamma W/o Thirupathi Chinna Narsimulu, age 37 years, Occ: Business, R/o H.No.23-90, Nandini Nagar, Makthal town & Mandal Narayanpet Dist., **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.169 admeasuring 150 Sq.Yrds., out of Sy.No.80/A, situated at Srinivasa Colony-II, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.185, **West:** 30 Ft. wide road, **North:** 16Ft. wide road, **South:** Plot No.170.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Allipur Village కి చెందిన M. Krishnamma W/o M. Ramulu, age 48 years, Occ: Housewife, R/o H.No. 2-16, Alipur Village, Mahabubnagar Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారికి ఇట్టి ఇంటిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఇంటి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులు, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఇంటి పై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఇంటిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

Residential house bearing No.1-76, assessment No.76, constructed in residential plot admeasuring 170.39 Sq.Yrds., plinth area Tile roof 282.07 SFt., Tin roof 227.90 SFt., situated at Allipur Village, Mahabubnagar rural Mandal, Mahabubnagar Dist., Which is bounded as under : **East:** 20 Ft. Seri & Anganwadi School & 15 Ft. Road, **West:** 1.6 Ft. Seri & House of Narsamma, **North:**House of Naganna Goud, **South:** House of Chennamma.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B. Mahesh S/o Chinna Hanmanthu, age 34 years, Occ: Business, R/o H.No.3-37, Venkatreddi pally, Gandeed Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Ayyagari Sindhu W/o B. Mahesh, age 33 years, Occ: Business, R/o H.No.3-37, Venkatreddi pally, Gandeed Mandal, Mahabubnagar Dist., **Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Non-agricultural land admeasuring 1.25 guntas, equivalent to 150 Sq. Yrds., out of Sy.No.223/D/1/1/2 situated at Maddur Village, Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Land of Jangeri Narsappa, **West:** Vendors remaining land, **North:** Land of Jangam Shanthakumar, **South:** Road

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు D. Ramu S/o D. Venkataiah, age 29 years, Occ: Business, R/o H.No. 4-22, Narva Village & Mndl., Narayanpet Dist., **Applicant / Borrower,** Smt. D. Malleshwari W/o D. Ramu, age 22 years, Occ: Agri., R/o H.No.4-22, Narva Vil & Mndl, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot (part) admeasuring 241.50 Sq.Yrds., out of Sy.No. 487/2, situated at Narva Village Shivara of Narva Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Some open place, **West:** Land of Pedda Ashamma, **North:** 20 Ft. wide road, **South:** Land of Shanthanna.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

హోలీ వేడుకల్లో కలెక్టర్, ఎస్పీ..

నారాయణపేట : నృత్యాలు చేస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, మార్చి 25 : జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన హోలీ వేడుకల్లో కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్‌గౌతమ్ పాల్గొన్నారు. తమ కార్యాలయంలో ఎస్పీ, పోలీసులతో కలిసి నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లింగయ్య, ఎస్‌బీ సీఐ రాంలాల్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సై శివశంకర్, పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో..

పాలమూరు, మార్చి 25 : జిల్లా శాఖ తరఫున రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ నాయకులు సోమవారం నాగర్‌కర్నూల్ డీఈవో గోవిందరాజులును కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ప్రచార కార్యదర్శి లింగం, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీరాములు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సభ్యులు, భాషా పండితులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు : నాగర్‌కర్నూల్ డీఈవోకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న భాషా పండితులు

బాధితుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మూసాపేట, మార్చి 25 : మూసాపేటకు చెందిన వారాల రామస్వామి భార్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. విషయం తెలిసిన రామస్వామి తోపాటు కలిసి మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు అతనికి స్నేహ హస్తం అందజేసి మేము తోడుగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. తోటి స్నేహితులంతా కలిసి రూ.48వేలు పోగు చేసి సోమవారం రామస్వామికి అందజేశారు. ఆర్థిక సాయం చేసినవారిలో రాఘవులుసాగర్, శ్రీశైలం, వహీద్, రజనీకాంత్, సత్యనారాయణ ఉన్నారు.

బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు

నవాబ్‌పేట, మార్చి 25 : మండలంలోని పల్లెగడ్డలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది బసవేశ్వరస్వామికి సోమవారం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెగడ్డ, గురుకుంట, కామారం, దర్వల్లి గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు, అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు పల్లెగడ్డ జంగయ్య, ప్రతాప్, నారాయణ, శ్రీను, పురుషోత్తం, సత్యయ్య, రాములు, పాండు తదితరులు పాల్గొన్నారు.

రామస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

రూ.లక్ష చెక్కు అందజేస్తున్న జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్

మూసాపేట, మార్చి 25 : మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి కొండపై ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్ సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. మూసాపేట మండలంలోని వేముల గ్రామస్తుడైన రవికుమార్‌ను పౌర్ణమిని పురస్కరించుకొని ఆహ్వానించారు. రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్ నిర్మాణం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అస్కని నరేందర్‌సాగర్, నిర్వాహకులు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ వెంటనే రూ.లక్ష చెక్కును అందజేశారు. ఆలయ కమిటీ తరపున ఆయనను ఘనంగా సన్మానించారు. ఆదేవిధంగా బలగం సినిమాలో నటించిన అరుసం మధుసూదన్ కూడా వచ్చి రామస్వామికి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఈవో శ్రీనివాస్‌రెడ్డి, గోవిందరెడ్డి, నరేశ్, సంపత్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా తిరుమలనాథుడి కల్యాణం

కోయిలకొండ : సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

హన్వాడ, మార్చి 25 : మండలంలోని మా దారం సమీపంలో కొండపై వెలసిన శ్రీరామ కొండ తిరుమల నాథస్వామి కల్యాణాన్ని సోమవారం నిర్వహించారు. స్వామివారికి సా యంత్రం డోలోత్సవంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. కాగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఘనంగా సామూహిక వ్రతాలు

కోయిలకొండ, మార్చి 25 : మండలంలోని అంకిళ్ల శివాలయంలో పౌర్ణమి సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను సోమవారం నిర్వహించారు. టీటీడీ పాలమూరు శాఖ కార్యదర్శి రామాచారి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు, భజనలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రఘునందర్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, బ్రహ్మయ్య, పెంటయ్య, దస్తప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్‌పల్లిలో..

ఊట్కూర్, మార్చి 25 : మండలంలోని ఎర్రగట్‌పల్లిలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. స్థానిక సంజీవరాయ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వ్రతం, ప్రత్యేక పూజల్లో దంపతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు సత్యనారాయణస్వామి వ్రత మహత్యం గురించి భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మద్దిగట్లలో ఈదమ్మ జాతర

మద్దిగట్లలో ఎడ్ల బండిపై వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్, మార్చి 25 : మండలంలోని మద్దిగట్లలో భక్తిశ్రద్ధలతో ఈదమ్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఆలయం చుట్టూ బండ్ల(శకటోత్సవ) ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా వేపాకు తోరణాలు కట్టి, ఆలయం చుట్టూ రంగు, రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ ఎండ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు ప్రదక్షిణ చేశాయి. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కదిరె ప్రియాంకరెడ్డి, గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.